విజేతలకు బహుమతులు ప్రదానం

నవాబుపేట, డిసెంబర్13: నవాబుపేట జడ్పీ పాఠశాల ఆవరణలో సీఎం కప్ క్రీడల్లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రదాన కార్యక్రమం శుక్రవారం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య విజేతలకు బహుమతులు అందజేశారు. అనం తరం పాఠశాల ఆవరణలో పిల్లలు ఆడుకోవడానికి కావాల్సిన ఆట స్థలాన్ని సొంత ఖర్చులతో సిద్ధం జేసిన పులుమామిడి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, ఎంపీటీసీ పులుగుర్ల భీమ్‌రెడ్డిని ఎమ్మెల్యే, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ ప్రభుత్వం రూ.150 కోట్లతో నియోజకవర్గానికి ఒక పాఠశాలను కేటాయించగా నవాబుపేట మండల కేంద్రంలో నిర్మించతలపెట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ రాంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గీతాసింగ్, కస్తూర్బాగాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలత, ఎంఈవో అబ్దుల్ రహమాన్, మాజీ ప్రజాప్రతినిధులు నాగిరెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.

నైపుణ్యాలను వెలికి తీసే విధంగా పోటీలు

కొడంగల్, డిసెంబర్ 13: గ్రామీణ ప్రాంత క్రీడాకారుల నైపుణ్యాలను ప్రోత్సహించే దిశగా సీఎం కప్ క్రీడా పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తున్నదని రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో సీఎం కప్ పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడుకటకం శివకుమార్, ఎంపీడీవో ఉషశ్రీ, మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, ఎంఈవో రాంరెడ్డి, ఎంపీడీవో కార్యాలయ సినియర్ అసిస్టెంట్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

షాపూర్ తండాలో తాగునీటి కష్టాలు..

మర్పల్లి, డిసెంబర్ 13 :మండలంలోని షాపూర్‌తండాలో మూడు రోజులుగా తాగు నీటికోసం ఇబ్బందులు పడుతున్నారు. మిషన్ భగీరథ నీళ్లు రాకపోవడంతో పాటు గ్రామంలో ఉన్న బోరుమోటరు కాలిపోయింది. భగీరథ నీళ్లు రావని తెలిసికూడా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోక పోవడంపై తండా వాసులు మండిపడుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో తాగునీటి ఇబ్బందులు లేకుండే అని, ఇప్పుడే ఈ విధంగా ఉంటే ముందు ముందు ఇంకా ఎలాగా ఉంటుందోనని తండా వాసులు పేర్కొంటున్నారు.. సంబంధిత అధికారులు తాగు నీటి సమస్యను తీర్చాలని తండా వాసులు కోరుతున్నారు

హాస్టళ్లలో వసతులు సక్రమంగా ఉండేలా చూడాలి

ముజాహిద్‌పూర్‌లో ఎస్టీ హాస్టల్‌ను పరిశీలిస్తున్న ఎంపీడీవో రామకృష్ణ

కులకచర్ల, డిసెంబర్ 13: హాస్టళ్లలో వసతులు సక్రమంగా ఉండేలా చూడాలని ఎంపీడీవో రామకృష్ణ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ముజాహిద్‌పూర్ గ్రామంలోని ఎస్టీ హాస్టల్‌లో వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్టల్‌లో అన్ని వసతులు సక్రమంగా ఉండేలా చూడాలని హాస్టల్ వార్డెన్‌ను సూచించారు. వసతీ గృహంలో పరిసరాల పరిశుభ్రత పాటించాలని, పరిశుభ్రమైన ఆహారాన్ని అందించాలని, మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే కులకచర్ల మండల పరిధిలోని ముజాహిద్‌పూర్ గ్రామంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించారు.

కులకచర్ల, డిసెంబర్ 13: మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి ఆలయంలో కులకచర్ల గ్రామానికి చెందిన రుక్ముద్దీన్ శుక్రవారం మధ్యాహ్నం అయ్యప్పస్వాములకు అన్నదానం ఏర్పాటు చేశారు. అయ్యప్పస్వాములకు బిక్ష ఏర్పాటు చేసిన రుక్ముద్దీన్‌ను కులకచర్ల అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు పట్లోళ్ల వెంకట్‌రాంరెడ్డి, కులకచర్ల గ్రామ మాజీ సర్పంచ్ సౌమ్యా వెంకట్‌రాంరెడ్డి, గురుస్వాములు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గురుస్వాములు అంగడి ఈశ్వరయ్య, మాలె రాములుగౌడ్ మడియకాడి రాజయ్య, శివకుమార్‌గౌడ్, చంద్రశేఖర్ ముదిరాజ్, గణేశ్, అయ్యప్పస్వాములు పాల్గొన్నారు.

టీజీయూఎస్ మండల కార్యవర్గం ఎన్నిక

కులకచర్ల, డిసెంబర్ 13 : కులకచర్ల మండల టీజీయూఎస్ మండల కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. టీజీయూఎస్ మండల గౌరవ అధ్యక్షుడిగా రాంచందర్, అధ్యక్షుడిగా శంకర్, ప్రధాన కార్యదర్శి భాస్కర్, అసోసియేట్‌గా ఖంద్యా, ఉపాధ్యక్షుడిగా తావుర్య, కోశాధికారిగా పాండు, సాంస్కృతిక కార్యదర్శిగా వి పాండు, ప్రచార కార్యదర్శిగా రాము, మహిళా అధ్యక్షురాలుగా గంగా, మహిళా కార్యదర్శిగా అలివేలు, మహిళా ఉపాధ్యక్షురాలుగా లక్ష్మి, కార్యదర్శులుగా శంకర్, సోమ్లు, దేవుల, కవిత, ఆర్ కవితలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. టీజీయూఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు తిమ్యానాయక్ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో కార్య వర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తామని తెలిపారు.

హీర్యానాయక్‌కు ఏమైనా జరిగితే ప్రభుత్వానిదే బాధ్యత

నిరసన వ్యక్తం చేస్తున్న గిరిజన విద్యార్థి సంఘం నాయకులు

కులకచర్ల, డిసెంబర్ 13: హీర్యానాయక్‌కు ఏమైనా జరిగితే ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలని గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు రాథోడ్ శ్రీనివాస్‌నాయక్ అన్నారు. శుక్రవారం కులకచర్ల మండల కేంద్రంలో లగచర్ల పులిచర్ల తండాకు కుచెందిన హీర్యానాయక్‌ను అరెస్టు చేయడం పట్ల నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లంబాడీ రైతు ప్రాణం పోతున్నా.. సంకెళ్లు వేసి తీసుకెళ్లిన ప్రభుత్వ తీరును ఖండిస్తున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డికి లంబాడీలు అంటే ఇంత చిన్నచూపు తగదన్నారు. లంబాడీ తండాలపై కక్షగట్టి వారి వ్యక్తిగత భావాజాలాన్ని దెబ్బతీసే విధంగా ప్రవర్తించడం సరికాదన్నారు. హీర్యానాయక్‌ను ఉగ్రవాదిని తీసుకెళ్లే విధంగా ఆస్పత్రికి తీసుకెళ్లడం యావత్ రైతాంగానికి, గిరిజన జాతి పట్ల రేవంత్‌రెడ్డి చూపిస్తున్న వైఖరికి నిదర్శనమని, ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారని అన్నారు. నమ్మించి మోసం చేసిన సీఎం ఈ విధంగా చేయించడం బాధాకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల ప్రజలకు అండగా ఉండాల్సింది పోయి వారిని భయభ్రాంతులకు గురిచేసి వారి ప్రాణాలతో చెలగాటమాడటం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. అక్రమంగా అరెస్టు చేసిన లంబాడీ రైతులను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చౌదరి గూడెం లంబాడీ హక్కుల పోరాట సమితి నాయకులు ఆకాశ్ నాయక్, జీవీఎస్ జి ల్లాకార్యవర్గ సభ్యులు అంబర్‌సింగ్‌నాయక్, కులకచర్ల మండల కార్యదర్శి అంకుష్‌నాయక్, గిరిజన నాయకులు డాక్టర్ ప్రసాద్‌నాయక్, వెంకట్ నాయక్, శివనాయక్, ప్రవీణ్‌నాయక్, నర్సింహులు, రాజు పాల్గొన్నారు.

కీచక ఉపాధ్యాయుడిపై పోక్సో కేసు నమోదు

ధారూరు, డిసెంబర్ 13: విద్యార్థినులపై అసభ్యంగా ప్రవర్తించడం, మద్యం తాగి పాఠశాలకు వచ్చి విద్యార్థినులను ఇబ్బందులకు గురిచేసిన ఉపాధ్యాయుడిపై పోక్సో కేసు నమోదు చేసిన ఘటన ధారూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. శుక్రవారం పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..ధారూరు మండల పరిధిలోని ధారూరు స్టేషన్ ప్రాథమికోన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న పెద్ద గొల్ల కిష్టయ్య, నివాసం అక్నాపూర్, నవాబ్‌పేట్ మం డలం. ప్రతిరోజు మద్యం తాగి పాఠశాలకు వచ్చి విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని విద్యార్థుల తల్లీదండ్రులు, గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో పోక్సో చట్టం ప్రకారం కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

నీటి సరఫరా బోరు వద్ద అపరిశుభ్రత

పరిగి, డిసెంబర్ 13: పరిగి మండలం నస్కల్ గ్రామంలోని ఎస్సీ కాలనీ, బీసీ కాలనీలకు తాగునీరు సరఫరా చేసే బోరు వద్ద నాచు పట్టి అపరిశుభ్రంగా మారినా పట్టించుకునే వారు లేరని గ్రామస్తులు వాపోయారు. నీటి కాలుష్యం జరిగి ఏదైనా ఇబ్బంది తలెత్తితే ఎలా అని వారు ప్రశ్నిస్తున్నారు. గ్రామంలో చెత్త చేరవేసే ట్రాక్టర్‌కు ఇటీవల రూ.2లక్షల వరకు ఖర్చయినట్లు గ్రామ కార్యదర్శి చూయిస్తున్నా, గ్రామంలోని మాలపోచమ్మ దేవాలయం, ప్రధాన రహదారి పక్కన చెత్త పేరుకు పోయిందని గ్రామస్తులు తెలిపారు. చెత్త, చెదారాన్ని తొలగించి, గ్రామాన్ని పరిశు భ్రంగా ఉంచాల్సి ఉండగా పట్టించుకునే వారు కరువయ్యారని, ఇందుకు సంబం ధించి అధికారులు వెంటనే చర్యలు చేపట్టా లని వారు కోరుతున్నారు.

పాఠశాల తనిఖీ

ఆదర్శ పాఠశాలలో బియ్యాన్ని పరిశీలిస్తున్న సీఐ, ఎంపీడీవో

మర్పల్లి, డిసెంబర్ 13: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలను మోమిన్‌పేట్ సీఐ నవీన్ కుమార్ శుక్రవారం పరి శీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో మధ్యాహ్న భోజనానికి వినియోగించే బి య్యాన్ని, కూరగాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంటగదితో పాటు ఆవరణను శుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూ చించారు.. ఆయన వెంట ఎంపీడీవో రాజమల్లయ్య, ఎస్సై సురేశ్, ఉపాధ్యాయులు ఉన్నారు

మహిళ హత్యాయత్నం కేసులో తండ్రీకొడుకుల రిమాండ్

కేసు వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ శ్రీనివాస్

పూడూరు, డిసెంబర్13: ఈ నెల10వ తేదీన గుర్తు తెలియని వ్యక్తులు బీబీ ఫాతీమా అనే మహిళ గొంతు కోసి మన్నెగూడ సమీపంలో వదిలివెళ్లిన ఘటనపై చన్గోముల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ కేసులోని నిందితులను పోలీసులు గుర్తించి పట్టు కోవడంతో శుక్రవారం పరిగి డీఎస్పీ ఎన్.శ్రీనివాస్,సీఐ విలేకరుల సమావేశంలో జరిగిన సంఘటన వివరాలను వెల్లడించారు. హైదరాబాద్‌లోని చాంద్రాయణగుట్ట పటేల్ నగర్ బండ్లగూడ ప్రాంతంలో బీబీ ఫాతీమా ఉంటుంది. ఎనిమిది సంవత్సరాల క్రితం ఆమె భర్త మక్బుల్ హుస్సేన్ ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. ఆమె ఇద్దరి కుమారుల వివాహం చేసి ఆమె ఒక్కతే వేరుగా కిరాయి ఇంట్లో ఉంటుంది. అదే ప్రాంతంలోని ఆమె ఇంటి పక్కకు ఉంటున్న రాజ్‌కుమార్‌తో బీబీ ఫాతీమాకు పరిచయం అయి వారి ఇద్దరి మధ్య వివాహేతర సంబంధం ఏర్పడింది. ఈ విషయం రాజ్ కుమార్ కుటుంబ సభ్యులకు తెలియడంతో ఇంట్లో గొడవలకు దారి తీసింది. అలాగే బీబీ ఫాతీమా తనను పెండ్లి చేసుకోవాలని రాజ్ కుమార్‌తో పట్టు బట్టింది. దీంతో బీబీ ఫాతీమాను చంపితే ఎలాంటి గొడవలు ఉండవని రాజ్‌కుమార్ అనుకున్నాడు. తన కుమారుడు శ్రీనుతో కలిసి హత్యకు ప్లాన్ చేసుకున్నారు. గతంలో మన్నెగూడ ప్రాంతంలోని ఓ ఫాంహౌస్‌లో పని చేశారు. ఆమెకు ఇక్కడే పని చూయిస్తానని చెప్పి కొడుకుతో కలిసి 9వ తేదీ రాత్రి వచ్చారు. మన్నెగూడలో మద్యం తాగి ఆ మత్తులోనే రోడ్డు పక్కలోని చెట్లల్లో ఇద్దరు కలిసి ఆమె గొంతు కోసి మృతి చెందిందని బావించారు. ఆమె వద్ద ఉన్న వెండి పట్టీలు, నగదును తీసుకొని నగరానికి వెళ్లారని డీఎస్పీ తెలిపారు. సీఐ శ్రీనివాస్‌రెడ్డి సూచనల మేరకు చన్గోముల్ ఎస్సై మధుసూదన్‌రెడ్డి, సిబ్బంది కలిసి వారిని పట్టుకొన్నట్లు తెలిపారు. నిందితులైన తండ్రీ కొడుకును రిమాండ్ చేసినట్లు డీఎస్పీ వివరించారు.

బైక్‌ను ఢీకొన్న బస్సు.. ఇరువురికి తీవ్ర గాయాలు

పరిగి, డిసెంబర్ 13 : మోటార్‌సైకిల్‌ను ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ఇరువురికి తీవ్ర గాయాలైన సంఘటన రంగాపూర్ తండా సమీపంలో చోటు చేసుకుంది. ఎస్ఐ సంతోష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పరిగి మం డలం పేట మాదారం గ్రామంలో శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయం ప్రారంభోత్సవం సంద ర్భంగా ఆ గ్రామానికి చెందిన బోయిని మహేష్, చాకలి యాదగిరి మోటార్‌సైకిల్‌పై పరిగికి వెళ్లి ఫ్లెక్సీలు వేయించుకొని 12వ తేదీ గురువారం రాత్రి 11 గంటల సమయంలో తిరుగు ప్రయాణంలో గ్రామానికి వెళ్తుండగా రంగాపూర్‌తండా సమీపంలో తమ గ్రామానికి వెళ్లేందుకు రోడ్డు దాటుతున్న సమయంలో ఆర్టీసీ బస్సు ఢీకొన్నది. ఈ సంఘటనలో యాదగిరికి ఎడమకాలు విరగడంతోపాటు అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. బోయిని మహేష్‌కు కాలు విరిగింది. ఇరువురికి తీవ్ర గాయాలు కావడంతో వారిని పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం తదుపరి చికిత్స నిమిత్తం వికారాబాద్‌కు తరలించారు. చాకలి యాదగిరి అన్న చాకలి రాందాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సంతోష్‌కుమార్ తెలిపారు.

ఈ నెల 23 నుంచి ఏబీవీపీ రాష్ట్ర మహాసభలు

ఏబీవీపీ మహాసభల పోస్టర్ విడుదల చేస్తున్న నాయకులు

పరిగి, డిసెంబర్ 13 : ఈనెల 23, 24, 25 తేదీల్లో సిద్దిపేట్‌లో ఏబీవీపీ రాష్ట్ర మహాసభలు జరుగుతాయని సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాయి గణేశ్, పట్టణ కార్యదర్శి గణేశ్, హాస్టల్ కన్వీనర్ ధనరాజ్, సాయి విశ్వనాథ్ తెలిపారు. ఈ మేరకు ఏబీవీపీ రాష్ట్ర మహాసభల పోస్టర్లను శనివారం వారు పరిగిలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర మహాసభలకు విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని వారు కోరారు.

విద్యతో పాటు ఆటలూ ముఖ్యమే

ధారూరు, డిసెంబర్ 13: విద్యార్థులకు విద్యతో పాటు మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడుతాయని ధారూరు తహసీల్దార్ షాజీదాబేగం అన్నారు. శుక్రవారం సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహించారు. మండల స్థాయిలో నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు, మెమొంటోలను అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ విజయేందర్, ఎంపీవో షఫీవుల్లాఖాన్, ఎంఈవో శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

నీటి సంపులో పడి వ్యక్తి మృతి

మర్పల్లి, డిసెంబర్ 13: ప్రమాద వశాత్తు నీటి సంపులో పడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మర్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం రాత్రి చోటు చేసుకుంది పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం కోటమర్పల్లి గ్రామానికి చెందిన రాములు (49) గురువారం ఉదయం నుంచి మద్యం తాగుతూనే ఉన్నాడు.. కుటుంబ సభ్యులు ఎంత చెప్పినా వినలేదు.. అదే రోజు సాయంత్రం రాములు బయటకు వెళ్తున్నానంటూ ఇంట్లో చెప్పి వెళ్లాడు.. రాత్రి 8 గంటల సమయంలో గ్రామ శివారులో ఉన్న వాటర్ ప్లాంట్ దగ్గర సంపులో పడి చనిపోయినట్లు గ్రామస్తులు కుటుంబ సభ్యులకు, పోలీసులకు తెలిపారు. మద్యం మత్తులో సంపులో నీళ్లు తీసుకునేందకు వెళ్లి అందులో పడి మృతి చెందినట్లు మృతుడి కుమారుడు భరత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సురేశ్ తెలిపారు

నేడు వసతి గృహంలో పేరెంట్స్ మీటింగ్

దోమ, డిసెంబర్ 13: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కొత్త డైట్ మెనూ ప్రారంభం నిమిత్తం శనివారం విద్యార్థుల తల్లిదం డ్రులతో పేరెంట్స్ మీటింగ్ నిర్వహించి విద్యార్థులకు ప్రభుత్వ వసతి గృహాల్లో ఇస్తున్న నాణ్యమైన భోజనం మెనూ గురించి ఉదయం 11 గంటల 30 నిమిషాల సమయంలో అవగాహన కల్పించడంతో పాటు గా విద్యార్థులతో పాటు తల్లి దండ్రులకు సహపంక్తి భోజనం ఏర్పాటు చేయడం జరిగిందని ఎంపీడీవో మహేష్ బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి వసతి గృహంలో ఉంటున్న విద్యార్థుల తల్లిదండ్రు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థుల ప్రతిభ



కంకల్ స్కూల్ విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

పూడూరు, డిసెంబర్13: 52వ జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన లో పూడూరు మండలం కంకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. వికారాబాద్‌లో 52వ జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించారు. ప్రదర్శనలో కంకల్ పాఠశా లకు చెందిన విద్యార్థినులైన శ్రీనిధి, వైష్ణవి రెండో బహుమతి పొందారు. బహుమతులను స్పీకర్ గడ్డ ప్రసాద్‌కుమార్, కలెక్టర్ ప్రతీక్ జైన్ అందజేశారు. ఈ సందర్భంగా కంకల్ పాఠశాల హెచ్ఎం పుష్ప, ఉపాధ్యాయులు కలిసి గైడ్ టీచర్ మహేశ్వరిని, గెలుపొందిన విద్యార్థులను అభినందించారు.

దోమ: వికారాబాద్ పట్టణంలో శు క్రవారం నిర్వహించిన 52వ జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో దోమ మండలం దాదాపూర్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి దయాకర్ వనరుల నిర్వ హణ అనే అంశంలో ప్రదర్శన నిర్వహించి జిల్లా స్థాయిలో రెం డవ బహుమతి సాధించాడు. అలాగే సిరి ధాన్యాలు వాటి ప్రాధాన్యత అనే అంశంలో అక్షయ అనే విద్యార్థి మరో రెండవ బహుమతిని సాధించింది. ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యా ర్థులకు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ బహుమతులు అంద జేసినట్లు దాదాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అమర్నాథ్ పేర్కొన్నారు. విద్యార్థులకు గైడ్‌లుగా వ్యవహరించిన శాంత్‌కుమార్, ఫెరోజ్ టీచర్లను ఆయన అభినందించారు.

అల్లు అర్జున్ అరెస్ట్ సరికాదు

- మాజీ ఎమ్మెల్యే ఆనంద్

వికారాబాద్, డిసెంబర్ 13: సినీ నటుడు అల్లు అర్జున్ అరెస్ట్ సరికాదు. జాతీయ స్థాయిలో తెలుగు సినీ పరిశ్రమకు గుర్తింపు తెచ్చిన వ్యక్తి అల్లు అర్జున్ అని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ శుక్రవారం ఒక ప్రకటనలో ఖండించారు. ఆ రోజు ప్రముఖులు వీఐపీలు వస్తున్నారు... భద్రత పెంచమని థియేటర్ యాజమాన్యం లిఖిత పూర్వకంగా ప్రభుత్వాన్ని కోరినా ఈ ప్రభుత్వం పట్టించుకోలేదని మండిపడ్డారు. ప్రభుత్వం ప్రజల భద్రత గాలి కొదిలేసి థియేటర్ దగ్గర ఎలాంటి భద్రత కల్పించకపోవడం వల్లే తొక్కిసలాట జరిగి ఒక మహిళ ప్రాణం కోల్పోయిందన్నారు. ఈ చేతగాని ప్రభుత్వం ప్రతి విషయంలో విఫలం అవుతూ వస్తుందని తెలిపారు. ప్రజల భద్రత గాలికొదిలేసి ఆ తప్పిదాన్ని ప్రముఖుల మీద రుద్ది అరెస్ట్‌లకు పాల్పడటం సిగ్గు చెటన్నారు. చట్టం ఎవరికీ చుట్టం కాదు .. ప్రజా పాలన అని చెప్పుకునే ఈ ప్రభుత్వానికి ప్రజల సమస్యల పట్ల కనీస అవగాహన లేకపోవడంతో ఎన్నో తప్పుడు నిర్ణయాలు తీసుకుని ఎంతో మంది ప్రాణాలు కోల్పోవటానికి కారణమైన సీఎం రేవంత్‌రెడ్డి ని మొదట అరెస్ట్ చెయ్యాలని డిమాండ్ చేశారు.

నేడు టీఎస్‌యూటీఎఫ్ జిల్లా మహాసభలు

పరిగి, డిసెంబర్ 13: పరిగి పట్టణంలోని కేఏఆర్ గార్డెన్‌లో టీఎస్‌యూటీఎఫ్ ఐదవ జిల్లా మహాసభలు శనివారం జరుగుతాయని మహాసభల నిర్వహణ కమిటీ కన్వీనర్ కె.వెంకటయ్య ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 9 గంటలకు మహాసభలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. మహాసభలకు ముఖ్యఅతిథులుగా పరిగి, తాండూరు ఎమ్మెల్యేలు టి.రామ్మోహన్‌రెడ్డి, బి.మనోహర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, జిల్లా విద్యా శాఖ అధికారి రేణుకాదేవి, టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కె.జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి, పి.మాణిక్‌రెడ్డి, వక్తలుగా రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులు ఆర్.వెంకట్‌రెడ్డి, తిరుపతయ్య హాజరవుతారని పేర్కొన్నారు. మహాసభలకు ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

రేపు మార్కెట్ కమిటీ పాలకవర్గాల ప్రమాణ స్వీకారం

పరిగి, డిసెంబర్ 13 : ఈనెల 15వ తేదీ ఆదివారం మధ్యాహ్నం జరిగే పరిగి, కులకచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్‌లు, పాలకవర్గాల ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, స్థానిక ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డిలు హాజరు కానున్నారు. ఈ సందర్భంగా పరిగి పట్టణంలో రూ.5కోట్లతో నూతనంగా నిర్మాణం చేపట్టనున్న మున్సిపల్ కార్యాలయానికి శంకుస్థాపన, రూ.2కోట్లతో బంజారా భవన్, రూ.6 కోట్లతో లక్నాపూర్ రోడ్డు నిర్మాణాలకు శంకుస్థాపన చేయనున్నారు.

అన్నం పెట్టె రైతుకు బేడిలా!

దౌల్తాబాద్, డిసెంబర్ 13: లగచర్ల ఘటనలో రిమాండ్ ఖైదీగా ఉన్న రైతు హీర్యానాయక్‌ను దవాఖానకు తరలించే సమయంలో పోలీసులు బేడీలు వేయడం దారుణమని దౌల్తాబాద్ మాజీ జడ్పీటీసీ కోట్ల మహిపాల్ ముదిరాజ్ శుక్రవారం ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో సమయంలో రైతును రాజు చేస్తానని చెప్పి ప్రస్తుతం రైతుకు బేడీలు వేయడం విడ్డూరంగా ఉందన్నారు. లగచర్ల దాడి సంఘటనలో రైతులపై అక్రమ కేసులను వెంటనే తొలగించాలని లేని పక్షంలో రానున్న రోజుల్లో తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు.

PUBLIC NOTICE

Our clients 1) Pathulavath Reddya, S/o. Pathulavath Somla Naik, Age: 69 years, Occ: Agriculture, R/o. H.No. 2-50/1, Yenugula Madugu Thanda, Siddapur (V), Kothuru (M), R.R.Dist. 2) Pathulavath Tulsia, S/o. Pathulavath Somla Naik, Age: 57 years, Occ: Agriculture, R/o. H.No. 2-109/3, Nagendra Nagar, Mahaboobnagar Dist. has enter into an agreement of sale purchase from Mohd. Abdul Jabbar, S/o. Mohd. Abdul Samad, Age: 54 years, Occ: Business, R/o. H.No. 22-8-584, Chatta Bazar, Lakkad koote, Charminar, Hyderabad, in respect of 1) Land adm Ac 0-15 gts. out to total land adm. 0-26 gts., in Sy.No. 262/U/1, 2) adm. Ac. 0-10 gts., out of total adm. Ac. 0-25 in Sy.No. 262/UU/1/1/1, both sitauted at Siddapur (V), Kothur (M), R.R.Dist. and paid substantial amounts to the 1) Pathulavath Reddya and 2) Pathulavath Tulsia.

If any body having any objection or claim whatsoever upon said property may contact the undersigned with relevant material paper within 3 days from the date of this notice, failing which my client will proceed for completion of sale transaction and thereafter no such claim or objection will be entertained.

S. MADHU KUMAR, Advocate
R/o. 16-11-476/93, Dilsukhnagar, Hyd.,
Cell No. 9247352218.
Date 13-12-2024, Place: R.R.Dist.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. 8520980099 / 8520874499.
NT-338978-AII

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు,
వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు
మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి, తాండూర్/కొడంగల్ } 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962